

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

గురువారం 07, మే 2026


## పంటలు కొంటారా...

# తన్నులు తింటారా..

- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- వరంగల్ రైతు సంగ్రామ సదస్సులో ప్రభుత్వానికి హెచ్చరించిన కేటీఆర్
- పండించిన ప్రతి గింజను కొనేదాకా కాంగ్రెస్ ను వదిలిపెట్టం
- రైతన్నల అవస్థలపై కష్టాలపై ఆవేదన
- కాంగ్రెస్ రైతు డిక్లరేషన్ ఇచ్చి సరిగ్గా నాలుగేళ్ల అయిన సందర్భంగా వరంగల్ లో సభ
- పలు తీర్మానాలను చేసిన రైతు సంగ్రామ సదస్సు



**వరంగల్, అక్షిత బ్యూరో:** రైతులు పండించిన పంటలను కొంటారా లేదా 70 లక్షల తెలంగాణ రైతన్నల చేతిలో తన్నులు తింటారా అని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీ రైతన్నల పంటలను కొనకుంటే గ్రామ గ్రామాన తెలంగాణ రైతన్నలు నాగళ్లను మడత పెట్టి మరి సరిహద్దుల వరకు ఉరికిస్తారని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణ రైతన్నల చైతన్యాన్ని తక్కువ అంచనా వేయొద్దని కేటీఆర్ హెచ్చరించారు. తెలంగాణలో రైతన్నల పంటలు అన్ని చివరి గింజ దాకా కొనేదాకా కాంగ్రెస్ పార్టీని వదిలిపెట్టేదే లేదని కేటీఆర్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్ ఇచ్చి మిగతా 2లో..

## పోకిరీల వెకిలి చేష్టలకు చెక్!

- సగటు మహిళగా రోడ్డుపై నిలుచొని
- అర్ధరాత్రి ఆకతాయిల ఆటలకు చెక్
- లేడీస్ సింగం..కమీషనర్ సుమతి

**ఎల్బీనగర్/ అక్షిత ప్రతినిధి:** దిల్ సుఖ్ నగర్ మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ సుమతి తన వినూత్న



ఆలోచనలతో అర్ధరాత్రి సుమారుగా 12 గంటల నుండి తెల్లవారు జామున 3 గంటల వరకు పోలీస్ మిగతా 2లో..






- అద్దంకి నరేష్ జారీ చేసిన 181 పట్టాల్లో భారీ అవకతవకలు
- ఆర్టీఐతో " సంచలన" నిజాలు వెలుగులోకి
- దుగినెపల్లిలో 20 మంది రైతులకు పట్టాలిస్తే 6 ఫైళ్లే లభ్యం
- పినపాక రెవెన్యూలో అసలేం జరుగుతోంది?

# పినపాకలో "పట్టా" పుస్తకాల "గుట్టురట్టు"!

**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత బ్యూరో:** పినపాక మండలంలో గతంలో తహసీల్దారుగా పనిచేసిన అద్దంకి నరేష్ హయాంలో జారీ చేసిన పట్టాల వ్యవహారం ఇప్పుడు వివాదాస్పదంగా మారింది. ఆయన హాయంలో మొత్తం 181 పట్టాలు జారీ చేసినట్లు సమాచార హక్కు చట్టం దరఖాస్తుకు వివరాలు అందించగా అధికారిక రికార్డుల్లో నమోదై ఉండగా, వాటి వెనుక భారీ స్థాయిలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. ఈ వ్యవహారంపై మానవహక్కుల కార్యకర్త గంగాధర కిషోర్ కుమార్ ఆర్టీఐ దాఖలు చేయడంతో ఒక్కొక్కటిగా సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఆర్టీఐ ద్వారా పొందిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని నిర్వహించిన రికార్డు వెరిఫికేషన్‌లో అనేక అనుమానాస్పద అంశాలు బయటపడినట్లు తెలు స్తోంది. ముఖ్యంగా దుగినేపల్లి రెవెన్యూ గ్రామంలో 20 మంది రైతులకు పార్టిషన్ పట్టాలు మంజూరు చేసినట్లు నమోదై ఉన్నప్పటికీ, రికార్డుల పరిశీలనలో కేవలం ఆరు పట్టాలకు సంబంధించిన ఫైళ్లు మాత్రమే లభించడం ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మిగిలిన 14 మందికి జారీ చేసిన పట్టాలకు సంబంధించిన ఫైళు ,, దరఖాస్తులు, పరిశీలన నోట్లు, స్థల ధృవీకరణ పత్రాలు ఎక్కడున్నాయన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఇంకా విచిత్రమేమిటంటే, అందుబాటులో ఉన్న మిగతా 2లో..



## డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి

- ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలి : కలెక్టర్ బి.చంద్రశేఖర్





**నల్గొండ టౌన్, అక్షిత న్యూస్:** ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 4 నుండి నిర్వహిస్తున్న రైతు వారోత్సవంలో భాగంగా రైతులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించే క్రమంలో మూడవ రోజైన బుధవారం నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని పానగల్ రైతు వేదికలో జిల్లా సహకార శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సద స్సుకు జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులు డిమాండ్ ఉన్న పంటలు పండించాలని, ప్రత్యేకించి ఆయా భూములకు అనుకూలంగా మిగతా 2లో..

# పినపాకలో "పట్టా" పుస్తకాల "గుట్టురట్టు"!

(మొదటి పేజీ తరువాయి)

కొంతమంది పట్టాదారుల ఫైళ్లలో కూడా భూమి వివరాలు, సర్వే నంబర్లు, ఆధార్ అనుబంధాలు, గ్రామస్థాయి ధృవీకరణలు పూర్తి స్థాయిలో లేకపోవడం గమనార్హం. కొన్నిచోట్ల ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తుల పేర్లతో వేర్వేరు పట్టాలు మంజూరు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై స్పందించిన గంగాధర కిషోర్ కుమార్ మాట్లాడుతూ, "ప్రభుత్వ భూములను అర్హుల పేర్లతో కాకుండా అనర్హులకు పట్టాలు చేసినట్లు అనుమానాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం ఒక రెవెన్యూ గ్రామానికి చెందిన రికార్డులు మాత్రమే తనిఖీ చేసినట్లు తెలిపారు. అందులోనూ 20 మందికి గానూ ఆరుగురికి సంబంధించిన ఫైళ్ళు మాత్రమే ఉన్నాయని, మిగతా 14 మంది రైతులకు సంబంధించిన ప్రొసీడింగులు లేవని తెలిపారు. పట్టాలు పొందిన రైతుల వివరాలు రెవెన్యూ రికార్డులలో లేవని, గిరిజనేతరులకు 1/70 అమలులో ఉన్న చోట అవకతవకలు జరిగాయని పార్టిషన్ పట్టాలు మాత్రమే కాకుండా వారసత్వ పట్టాలలోనూ తీవ్రమైన అవకతవకలు జరిగే అవకాశం ఉన్నదని, పూర్తి స్థాయిలో రికార్డుల తనిఖీ అనంతరం వివరాలు అందిస్తానని అక్షిత ప్రతినిధికి తెలిపారు.

### అసలు ఫైళ్లు మాయం అయ్యాయా? లేక కావాలనే తొలగించారా?

పినపాక మండలం దుగినేపల్లి రెవెన్యూ గ్రామంలో గత తహశీల్దార్ అద్దంకి నరేష్ మంజూరు చేసిన పట్టాల తాలుకు ఫైళ్ళు ఎక్కడున్నాయి అనేది ఇప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న. రికార్డుల తనిఖీ కోసం గత ఏడాది ఆగష్టులో దరఖాస్తు చెయ్యగా రకరకాల కారణాలు చెబుతూ ఇప్పటికీ మూడుసార్లు రికార్డుల తనిఖీ వాయిదా వేశారు పినపాక మండల రెవెన్యూ అధికారులు. దాదాపు ఎనిమిది నెలల పాటు రికార్డుల తనిఖి అడ్డుకోవాల్సిన అవసరం ఏమొచ్చింది? ఖచ్చితంగా అవినీతి జరిగే ఉంటుందా అన్న అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. స్థానిక ప్రజలు కూడా ఈ వ్యవహారంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్హులైన గిరిజనులు, పేదలకు భూములు అందకపోగా, కొందరు మధ్యవర్తులు మరియు ప్రభావశీలులు లబ్ధిపొందినట్లు ఆరోపిస్తున్నారు. మొత్తం 181 పట్టాలపై జిల్లా స్థాయి విచారణ జరగాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

### పొట్లపల్లిలో చేసిన పీఓటి పట్టా ఫైలు మాయం?

పీవోటీ పట్టా మంజూరులో రెవెన్యూ నిబంధనలు పాటించలేదనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గతంలో వివాదాస్పదంగా ఉన్న ఈ అంశం ప్రస్తుతం రెవెన్యూ శాఖలో చర్చనీయాంశంగా మారింది. పొట్లపల్లి రెవెన్యూ గ్రామంలో మంజూరు చేసిన పీ.ఓ.టి పట్టాకు సంబంధించిన ప్రొసీడింగ్, పూర్తి ఫైలు ఎనిమిది నెలలుగా అందుబాటులోకి రాకపోవడం పలు అనుమానాలను రేకెత్తిస్తుంది. భూముల బదలాయింపు నిషేధ చట్టం కింద పట్టా ఇవ్వాలంటే కఠినమైన నిబంధనలు ఉంటాయి. కానీ ఎనిమిది నెలలుగా ఆ ఫైలును బహిర్గతం చేయకపోవడం, రికార్డుల తనిఖీని పదే పదే వాయిదా వేయడం చూస్తుంటే.. అక్కడ నిబంధనల ఉల్లంఘన జరిగిందనే వాదనకు బలం చేకూరుస్తోంది. మరి ఉన్నతాధికారులు స్పందించి పూర్తి స్థాయి దర్యాప్తు చేపడతారా? లేక వ్యవహారం మళ్లీ ఫైళ్లకే పరిమితం అవుతుందా? అన్నది వేచి చూడాల్సి ఉంది. పూర్తి సమగ్రమైన రికార్డు వెరిఫికేషన్ పూర్తియిన తరువాత ఆధారాలతో సిసిఎల్ఏకి కంప్లైంట్ చేయనున్నట్టు దరఖాస్తుదారుడు అక్షిత ప్రతినిధికి తెలియజేశారు.

# పోకిరీల వెకిలి చేష్టలకు చెక్!

(మొదటి పేజీ తరువాయి)

యూనిఫాంలో కాకుండా సివిల్ డ్రెస్ లో రోడ్డుపైన నిలుచొని ఉంది. అర్థరాత్రి మహిళా ఒంటరిగా ఉండడంతో సుమారుగా 40 మంది పోకిరి యువకులు వెకిలి చేష్టలు వెకిలి మాటలతో అసభ్యకరంగా ప్రవర్తించారు. బస్సు కోసం ఎదురు చూస్తున్నట్టు రోడ్డుపై నిలబడగా పోకిరిల వెకిలి చేష్టలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. పోలీస్ కమిషనర్ గా కాకుండా సగటు మహిళగా రోడ్డుపై నిలబడగా ఆకతాయిలా వేధింపులు స్వయంగా చూడాల్సి వచ్చింది, ఆమె డ్యూటీలో జాయిన్ 5 రోజులు గడిచి ఎలాంటి సెక్యూరిటీ లేకుండా తాను సొంత ఆలోచనతో మొక్కవోని ధైర్యంతో ఆకతాయిల వెకిలి చేష్టలు రోడ్డుపై నిలుచుని గమనించింది. ఇందులో ఆశ్చర్యకర విషయం ఏమిటంటే ఆమెను సుమారుగా 40 మంది యువకులు చుట్టుముట్టారు అందులో ఎక్కువ మంది చదువుకునే విద్యార్థులు ఇంకా కొంతమంది గంజాయి ఇతర మాదకద్రవ్యాలు సేవించి మత్తులో ఉండి అసభ్యకరంగా ప్రవర్తించారు తెల్లవారుజామున 3 గంటల 30 నిమిషాల వరకు కూడా ఆ ప్రాంతానికి పోలీస్ పెట్రోలింగ్ వాహనము రాకపోవడం విశేషం ఇదంతా గమనిస్తూ ధైర్యంతో అక్కడే నిలుచున్న కమిషనర్ సుమతికి మూడు గంటల 30 నిమిషాల సమయంలో బీట్ కానిస్టేబుల్ ఎదురయ్యాడు, వెంటనే 40 మంది యువకులను పోలీస్ స్టేషన్‌కు తరలించి యువకులకి పోలీస్ కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ప్రాంతంలో హాస్టల్స్ ఎక్కువగా ఉండడంతో ఇలాంటి వారి వేధింపులు ఎక్కువ రాత్రివేళ జరుగుతున్నాయని ఇది ప్రతి ఒక్కరు గమనించాలని ఎలాంటి ఇబ్బందులకు గురిచేసిన వెంటనే పోలీస్ కి సమాచారం అందించాలని మాదక ద్రవ్యాలు సేవించి మహిళలపైన విద్యార్థినిలపైన వేధింపులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా అన్నారు.

# పంటలు కొంటారా... తన్నులు తింటారా..

(మొదటి పేజీ తరువాయి)

సరిగ్గా నాలుగు సంవత్సరాలైనా ఒక్క హామీని నెరవేర్చకపోవడాన్ని నిరసిస్తూ వరంగల్‌లో ఏర్పాటు చేసిన రైతు సంగ్రామ సదస్సు సభలో కేటీఆర్ ప్రసంగించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర రైతాంగాన్ని మోసం చేస్తున్న తీరుపైన విరుచుకుపడ్డారు.



రైతన్నలు ఆందోళన చెందవద్దని, ఆత్మహత్యల గురించి ఆలోచించవద్దని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అవసరమైతే కాలర్ పట్టుకొని కాంగ్రెస్ పార్టీని నిలదీద్దామని, గ్రామ గ్రామాల్లో కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులను తన్ని తరిముదాము కానీ ఎవరూ ఆత్మహత్యలు చేసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. కేవలం కొన్న పంటలకు బోనస్ ఇవ్వాల్సి వస్తుందన్న ఏకైక ఉద్దేశంతోనే రాష్ట్రంలోని రైతన్నలను మోసం చేస్తున్నదని కేటీఆర్ అన్నారు.

రేవంత్ రెడ్డికి సిగ్గు, శరం ఉంటే రైతన్నల కష్టాలను పట్టించుకోవాలని, లేకుంటే తెలంగాణ రైతన్నలతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తన్ని తరిముతామని హెచ్చరించారు. గత 48 గంటల్లో దాదాపు ఎనిమిది మంది రైతన్నలు రాష్ట్రంలో ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్రమైన ఆవేదన వ్యక్తం చేసిన కేటీఆర్ ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే దీనికి కారణమన్నారు.

రైతన్నలు ఆరుగాలం శ్రమించి పండించిన పంటను కూడా కొనుగోలు చేయలేని చేతగాని దద్దమ్మ దగుల్బాజీ ప్రభుత్వం కాంగ్రెస్ అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండున్నర సంవత్సరాల్లో రైతన్నలను నిండా ముంచుతున్న కాంగ్రెస్ పార్టీ నాలుగు సంవత్సరాల క్రితం రాహుల్ గాంధీని తెచ్చి రైతు డిక్లరేషన్ పేరిట అడ్డగోలుగా హామీలు ఇచ్చి రైతులతో ఓట్లు వేయించుకున్నదని మండిపడ్డారు. రాహుల్ గాంధీ రైతు హామీలు ఇచ్చి డిక్లరేషన్ పేరిట ఓట్లు దోచుకొని ఢిల్లీకి పారిపోయారని, తెలంగాణ రైతన్నలు ఆత్మహత్యల పాలవుతుంటే, అవస్థలకు గురవుతుంటే రాహుల్ గాంధీ ఎక్కడ ఉన్నారని కేటీఆర్ ప్రశ్నించారు.

రైతు భరోసా, రైతు రుణమాఫీ, పంటలకు బోనస్, పంటల కొనుగోళ్లు, యూరియా సరఫరా, కరెంటు కోతలు ఇలా రాష్ట్ర రైతాంగం పూర్తి సంక్షోభం దిశగా పోతున్నదని ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మేల్కొని రైతన్నల కష్టాల పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రైతన్నలు ఇంత అవస్థలు పడుతుంటే సిగ్గులేకుండా కాంగ్రెస్ పార్టీ రైతు వారోత్సవాలు, రైతు మేళాల పేరిట టైం పాస్ చేస్తున్నదన్నారు.

ఎన్నికల ముందు 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేస్తామని చెప్పి చివరికి 12 వేల కోట్ల రూపాయలు మాత్రమే చేసి రైతులను మోసం చేయడంతో అనేకమంది రైతన్నలు అప్పుల పాలయ్యారన్నారు. రైతులను రెచ్చగొట్టి బ్యాంకుల నుంచి రెండు లక్షల రుణాలు తెచ్చుకోవాలి, మాఫీ చేస్తామని చెప్పి మోసం చేసిందని కేటీఆర్ అన్నారు. రైతుల ఖాతాల్లో రైతు బంధు రావడం లేదు కానీ రాహుల్ గాంధీకి మాత్రం ప్రతి నెల టంచనుగా డబ్బులు పడుతున్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ లో ప్రెస్ క్లబ్ లో సమావేశం పెట్టి మరి రైతులకు రుణమాఫీ అంశంలో చర్చకు రావాలని రేవంత్ రెడ్డిని సవాలు చేస్తే పారిపోయిన పిరికిపంద అని కేటీఆర్ అన్నారు. ఒకప్పుడు కాంగ్రెస్ పాలనలో అన్నదాతలకు అడ్రస్ గా ఉన్న తెలంగాణ రాష్ట్రం, భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో వ్యవసాయ రంగానికి దేశంలోనే ఆదర్శంగా నిలిచిందన్నారు. కానీ మళ్ళీ ఈ కాంగ్రెస్ పాలనలో ఆత్మహత్యలు, పాముకాట్లు, వ్యవసాయ సంక్షోభం వంటి అన్ని సమస్యలు తిరిగి వస్తున్నాయి అన్నారు.

వ్యవసాయ సంక్షేమ పథకాలు అన్నింటిని రద్దు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం మరి మూడేళ్లలోపే మూడు లక్షల డెబ్బై వేల కోట్ల రూపాయల అప్పు తెచ్చి ఎవరికి దోచి పెట్టిందని కేటీఆర్ ప్రశ్నించాడు. కనీసం ఎరువులు ఇవ్వడం చేతకాని ఎధవల సర్కార్ కాంగ్రెస్ పార్టీ అని పంటల కొనుగోలును పక్కకు పెట్టి కమిషన్లు, కాంట్రాక్టుల పైననే కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించిందన్నారు. రైతులు ఎండల్లో నిలబడి చక్కర వచ్చి పడిగాపులు పడి పడిపోతుంటే ఢిల్లీకి విమానాల్లో చక్కర్లు కొడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇంత వ్యవసాయ సంక్షోభ పరిస్థితులు ఉన్నా రైతు మరణాలు కొనసాగుతున్న ఇప్పటిదాకా ఒక్క సమీక్షా సమావేశాన్ని కూడా నిర్వహించిన పాపాన పోలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ బీజేపీ దేశంలో జాతీయ స్థాయిలో అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలనే కొనసాగిస్తుందన్నారు. బీజేపీ పార్టీ కూడా నల్ల వ్యవసాయ చట్టాలను తీసుకువచ్చి రైతుల నిరసనతో వెనక్కి తగ్గిందని స్వయంగా ప్రధాన మంత్రి క్షమాపణ కోరిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక నాలుగు పంట సీజన్లు వచ్చినయి కానీ పండించిన పంటను కొనుగోలు చేయమన్న ప్రతిసారి రైతులకు కష్టాలే ఎదురవుతున్నాయని, కొనుగోలు కేంద్రాలు పెట్టక, పెట్టిన కొనుగోలు కేంద్రాలలో పంటను కొనుగోలు చేయక తీవ్రంగా అవస్థల పాలు చేస్తున్నదని కేటీఆర్ అన్నారు. ఈ సందర్భంగా రైతన్నల పంటలను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని, ఆత్మహత్యలకు సంతాపం ప్రకటించి రైతు మరణాల పాలైన రైతన్నలకు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వరంగల్ రైతు డిక్లరేషన్ ను సంపూర్ణంగా అమలు చేయాలని, రైతుల రుణమాఫీని సంపూర్ణంగా పూర్తి చేయడంతో పాటు రైతు భరోసా బకాయిలు చెల్లించాలని తీర్మానాలు చేశారు. కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్, బారాస నేతలు బోయినపల్లి వినోద్ కుమార్, సిరికొండ మధుసూదనా చారి, వరంగల్ తూర్పు పశ్చిమ మాజీ ఎమ్మెల్యేలు నన్నపనేని నరేందర్, దాస్యం వినయ్భాస్కర్, మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, సత్యవతి రాథోడ్, తాటికొండ రాజయ్య కొండల లక్ష్మయ్య శ్రీనివాస్ రెడ్డి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# డిమాండ్ ఉన్న పంటలను సాగు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉండే పంటలు పండిస్తే అధిక దిగుబడులతో పాటు, అధిక లాభాలు సాధించవచ్చని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సాయిల్ హెల్త్ కార్డులను మంజూరు చేసే ప్రక్రియను ప్రారంభించిందని, ఆయా గ్రామాలలోని భూములకు అనుగుణంగా పంటలు వేసేందుకు జిల్లా యంత్రాంగం తరుపున అవసరమైతే ఒక డ్రైవ్‌లా భూముల సారవంతం పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. పండిన పంటకు పూర్తిస్థాయిలో లాభం వచ్చినప్పుడే రైతు అలాంటి పంటల వైపు మొగ్గు చూపుతాడని, మార్కెట్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంటుందని అన్నారు. వ్యవసాయంలో మార్పులు చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. వరిలో ఎల్లప్పుడూ దొడ్డు బియ్యం కాకుండా, డిమాండ్ ఉన్న సన్న బియ్యం ఇతర రకాల ధాన్యాన్ని పండించాలని రైతులకు సూచించారు. రైతు సంక్షేమంలో భాగంగా తిప్పర్తి ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న భూమిని రైస్ మిల్ ఏర్పాటు చేసేందుకు సుముఖ వ్యక్తం చేసిన నేపథ్యంలో నాబార్డ్. అధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చెప్పారు. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ద్వారా ఇచ్చే రుణాలకు ఎలాంటి పాస్ పుస్తకాలు లేకుండా ఆన్లైన్లో భూభారతి వివరాల ఆధారంగా లోన్లు మంజూరు చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు సిఈఓను ఆదేశించారు.

జిల్లాలో ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని, ధాన్యం సేకరణను త్వరలోనే పూర్తి చేస్తామని కలెక్టర్ వెల్లడించారు. రైస్ మిల్లర్లు, లారీలు, వర్షం, తదితర కారణాలవల్ల కొనుగోలులో కొద్దిపాటి జాప్యం ఏర్పడిందని, మిల్లర్లు, హమాలీలు తదితర సమస్యలను రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి, ఆర్ అండ్ బి శాఖ మాత్యులతో మాట్లాడి చర్చించి సమస్యలన్నీ అధిగమించడం జరిగిందని తెలిపారు.

ప్రస్తుతంధాన్యం తరలిం చేందుకు 900 లారీలు ఏర్పాటు చేయడం జరిగిందని, కేవలం 20 రోజు లలో 3 లక్షల ఇరవై వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ప్రతిరోజు ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులు, సిబ్బందితో టెలికాన్ఫరెన్స్, వీడియో కాన్ఫరెన్స్, సమీక్షలు నిర్వహిస్తున్నామని, ధాన్యం సేకరణ వేగవంతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుతం మిల్లులలో అన్లోడింగ్ సమస్య లేదని తెలిపారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సహకార శాఖ సొసైటీల ద్వారా అందించే పథకాలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని, ధాన్యం కొనుగోలుపై రాష్ట్ర ఆర్అండ్ బి మంత్రితో పాటు, జిల్లా కలెక్టర్ ప్రతిరోజు సమీక్షిస్తున్నారని, వారం, పది రోజుల్లో దాన్యం తరలించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని, రైతులు ఎల్లప్పుడూ వరినే సాగు చేయకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని కోరారు.

ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు వారి శాఖ ద్వారా అందించే పథకాలపై రైతులకు అవగాహన కల్పించారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, పిఎసిఎస్ అధ్యక్షులు నాగరత్నరాజు, సహదేవరెడ్డి, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, ఎల్డిఎం శ్రామిక్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ పాల్గొన్నారు.

జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

గురువారం 07, మే 2026





# ఘనంగా మూల నక్షత్ర పూజలు

**భక్తులతో కిటకిటలాడిన ఆలయం**

**అమ్మవారికి ప్రత్యేక ముడుపుల కార్యక్రమంలో భక్తులు**

**ఘనంగా హోమ కార్యక్రమం**

**జగిత్యాల, అక్షితబ్యూరో:** జగిత్యాల పట్టణానికి సమీపంలోని నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ గుట్టపై కొలువై ఉన్న శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారి జన్మ నక్షత్రం అయిన మూల నక్షత్రం సందర్భంగా మూల నక్షత్రం పూజలు విశేషంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారి మూల విరాట్‌కి అభిషేకం నిర్వహించి తదుపరి పూలతో అలంకరణ చేసి భక్తులకు దర్శనమిచ్చారు తదుపరి భక్తులచే ఉదయం 9 గం.లకు సరస్వతి హోమం నిర్వహించారు తదుపరి కోరిన కోరికలు తీర్చుతున్న చదువుల తల్లికి భక్తులు ముడుపులు కట్టుకున్నారు ఉదయం 10గం లకు చిన్న పిల్లలకు అక్షరాభ్యాసాలు ఘనంగా నిర్వహించారు తదుపరి వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ మూల నక్షత్రం సందర్భంగా ఆలయ కమిటీ వారిచే 12 గం.లకు విచ్చేసినటువంటి భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ పౌండర్ మాజీ ఎమ్మెల్సీ బండారి కమలాకర్ రావు దంపతులు, కార్యదర్శి బండారి వేణుగోపాల్ రావు దంపతులు, ఆలయ కమిటీ సభ్యులు వెన్నమనేని కృష్ణారావు దంపతులు, గంప రాములు, చకినం ప్రసాద్, బోనగిరి సురేష్, ఏలిమిల్ల సత్తయ్య, బాపురెడ్డి మరియు ఆలయ అర్చకులు కేతరాజు లక్ష్మి నరసింహ శర్మ, భక్తులు తదితరులు పాల్గొన్నారు

# అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార పంపిణీ

**చిన్నారుల ఆరోగ్యమే లక్ష్యం :13వ వార్డ్ కౌన్సిలర్ కొత్త గంగాధర్**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 13వ వార్డు అంగన్వాడీ పాఠశాలలో బుధవారం చిన్నారులకు మరియు వారి తల్లిదండ్రులకు నిత్యావసర వస్తువుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. 13వ వార్డు కౌన్సిలర్ కొత్త గంగాధర్,అంగన్వాడీ టీచర్ కౌసల్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ప్రభుత్వం



అందిస్తున్న బియ్యం, నూనె, మరియు పిండిని లబ్ధిదారులకు అందజేశారు. కౌన్సిలర్ కొత్త గంగాధర్ మాట్లాడుతూ.. గర్భిణీలు, బాలింతలు మరియు చిన్న పిల్లలు పౌష్టికాహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని, ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు ప్రజలతో పాటు బిఆర్ఎస్ నాయకులు వంకేశ్వరం మోహన్, వంకేశ్వరం నిరంజన్, మరియు కొత్త మధు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల తల్లులకు పౌష్టికాహారం ప్రాముఖ్యతపై టీచర్ కౌసల్య అవగాహన కల్పించారు.

# నూతన డిజిపి సివి ఆనంద్‌కు శుభాకాంక్షలు తెలిపిన రమేష్‌చంద్ర

**రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం**

**ప్రజల ప్రాణ ఆస్తి భద్రతలో పోలీసులు నిబద్ధతతో పనిచేస్తున్నారు**

**సైబర్ నేరాలు మార్గద్రవ్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు రమేష్ చంద్ర**



**నాగారం, అక్షిత న్యూస్:** తెలంగాణ రాష్ట్ర నూతన డీజీపీగా బాధ్యత స్వీకరించిన సి వి ఆనంద్ ని బుధవారం తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ఈదుల రమేష్ చంద్ర మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన బాధ్యతలను స్వీకరించిన సందర్భంగా బిజెపికి విజయవంతమైన పదవీకాలం ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈదుల రమేష్ చంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. ప్రజల ప్రాణ, ఆస్తి భద్రతకు పోలీసులు నీ భద్రతతో పనిచేస్తున్నారని కొనియాడారు. నూతన డిజిపి సివి ఆనంద్ నాయకత్వంలో పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేసే ప్రజలకు దగ్గరగా ఉండే విధంగా సేవలు అందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పోలీసింగ్ ను మరింత బలోపేతం చేసి, ప్రతి గ్రామానికి భద్రత వాతావరణం కల్పించాలని కోరారు. అలాగే మహిళలు, బాలల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణ వంటి అంశాలపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పోలీస్ వ్యవస్థను మరింత ప్రజానుకూలంగా తీర్చిదిద్దాలని విజ్ఞప్తి చేశారు. పోలీసులపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించేలా పారదర్శకంగా, నిస్వార్థకంగా విధులు నిర్వహించడం అవసరమని తెలిపారు. నూతన డి జె పి సి వి ఆనంద్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు మరింత బలోపేతం కావడంతోపాటు నేరాల నియంత్రణలో గణనీయమైన పురోగతి సాధిస్తామని ఆయన నమ్మకం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలకు అనుగుణంగా పోలీస్ శాఖ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మోతే ప్రవీణ్, వేల్పుల సంజయ్, వెంకట్, యుగేందర్, విజయ్ తదితరులు పాల్గొని నూతన డిజిపికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ సహకారంతో మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం

**కల్వకుర్తి, అక్షిత ప్రతినిధి:** కల్వకుర్తి నియోజకవర్గం, కల్వకుర్తి మండలంలోని తుర్కలపల్లి గ్రామం బంగారమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఈ విషయాన్ని తుర్కపల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న మృతురాలు కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ అన్న సైన్యం దారమోని గణేష్,గ్రామ కంటెస్టెడ్ సర్పంచ్ ఐల శేఖర్ గౌడ్,బిఆర్ఎస్వి ఉపాధ్యక్షుడు నాగరాజు,చిటికల నరసింహ,కొంగండ శ్రీను,మల్లేష్,పరమేష్,నాగయ్య,పరుశురాం,పర్వతాలు,నెంబర్ వెంకటయ్య,వి అంజి, గ్రామ యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# గోశాలకు 5 ఎకరాల వరి గడ్డి విరాళం ఇచ్చిన శంకర్ రెడ్డి

**నారాయణపేట,అక్షిత ప్రతినిధి:** మండలంలోని కందేన్‌పల్లి గ్రామానికి చెందిన రైతు శంకర్ రెడ్డి తన ఉదారతను చాటుకున్నారు.ఆశన్ పల్లి గ్రామంలోని శివ శక్తి పీఠం గోశాలలోని మూగజీవుల ఆకలి తీర్చడానికి తన ఐదు ఎకరాల పొలంలోని వరి గడ్డిని విరాళంగా అందజేశారు. బుధవారం నాడు గోశాల యజమాని నారాయణ స్వామికి ఈ మేతను అధికారికంగా అప్పగించారు.



ఈ సందర్భంగా రైతు శంకర్ రెడ్డి మాట్లాడుతూ

"సోషల్ మీడియాలో మూగజీవులకు మేత కొరత ఉందనే విషయాన్ని గమనించాను. ఎండలు ముదురుతున్న వేళ పశువులకు మేత దొరకడం కష్టమవుతోంది. మన చేతుల్లో ఉన్నప్పుడు తోటి వారికి, ముఖ్యంగా మూగజీవులకు సహాయం చేయడం మన బాధ్యత. నా పొలంలోని గడ్డి గోశాలలోని పశువుల ఆకలి తీర్చడానికి ఉపయోగ పడటం నాకు ఎంతో తృప్తిని ఇస్తోంది. ప్రతి రైతు తమకు తోచిన విధంగా ఇటువంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి" అని కోరారు. గోశాల యజమాని నారాయణ స్వామి మాట్లాడుతూ

"గోశాలలోని పశువులకు మేత కొరత ఏర్పడిన సమయంలో శంకర్ రెడ్డి స్పందించిన తీరు అభినందనీయం.ఐదు ఎకరాల గడ్డిని విరాళంగా ఇచ్చి దైవ సమానమైన మనసును చాటుకున్నారు. వారి సేవను గుర్తించి అందుకు వారిని కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. వారికి వారికి కుటుంబానికి భగవంతుని ఆశీర్వాద లతో ఎల్లప్పుడూ కలిగి ఉండాలని, మూగజీవుల పట్ల ఇలాంటి ప్రేమను కనబరిచే దాతల సహకారం ఎంతో అవసరం. శంకర్ రెడ్డి కి గోశాల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు రైతులు రవి కుమార్,కావాలి లాలప్ప, ఠాగూర్,బోయిని మాణిక్యప్ప,బోయిని చెంద్రప్ప,కావాలి ఈశ్వరప్ప, మాలా శంకరప్ప,గొల్ల శంకరప్ప గ్రామస్థులు పాల్గొని శంకర్ రెడ్డి చేసిన ఈ మంచి పనిని అభినందించారు.

# సంగారెడ్డి అడిషనల్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన టి.ఎల్. సంగీత

**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ)గా టి.ఎల్. సంగీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, సిబ్బంది ఆమెకు స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం రెవెన్యూ శాఖ అధికారులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సన్నిహితంగా పరిచయం చేసుకున్నారు. అడిషనల్ కలెక్టర్‌గా జిల్లా అభివృద్ధి, రెవెన్యూ పరిపాలనను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని టి.ఎల్. సంగీత తెలిపారు.



## వ్యవసాయ రంగానికి సౌరశక్తి..

# రైతు అభివృద్ధికి దిశానిర్దేశం

### 99 రోజుల కార్యాచరణలో భాగంగా "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కింద రైతు వారోత్సవాలు

**జగిత్యాల అక్షితబ్యూరో:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎనర్జీ శాఖ ఆధ్వర్యంలో, "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణలో భాగంగా, రైతు వారోత్సవాలు 04-05-2026 నుండి 09-05-2026 వరకు నిర్వహించబడుతున్నాయని జగిత్యాల సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బొంకూరి సుదర్శనం గారు తెలిపారు. ఇందులో భాగంగా "వ్యవసాయ క్షేత్రాలు - సౌర విద్యుత్ కేంద్రాలు" అనే అంశంపై ప్రత్యేక కార్యక్రమం 07-05-2026 ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు మండల స్థాయిలోని రైతు వేదికల్లో నిర్వహించబడనుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో రైతులు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు (FPOs), సహకార సంఘాలు, ప్రజా ప్రతినిధులు విస్తృతంగా పాల్గొనాలని కోరారు . రైతులకు , సౌర విద్యుత్ ఆధారిత సాగు విధానాలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు .



కార్యక్రమంలో భాగంగా సౌర శక్తి ప్రాముఖ్యత, పునరుత్పాదక ఇంధనాల అవసరంపై నిపుణుల ప్రసంగాలు

పియం కుసుమ్ కంపొనెంట్-ఎ & కంపొనెంట్-సి పథకాల వివరణ ఇప్పటికే లబ్ధి పొందిన రైతులు తమ అనుభవాలను పంచుకోవడం రైతులతో ప్రత్యక్ష పరస్పర చర్యలు, సందేహ నివృత్తి సౌర పంపింగ్ సిస్టమ్స్‌పై సాంకేతిక మార్గదర్శకాలు వివరిస్తారని చెప్పారు.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్లు, ప్రజా ప్రతినిధులు, విద్యుత్ శాఖ అధికారులు హాజరై రైతులకు మార్గనిర్దేశం చేయనున్నారని స్పష్టం చేశారు. మండల స్థాయిలో ఎఇ/ఏడీఈ లు, జిల్లా స్థాయిలో ఎస్ఈ లు కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నారని వివరించారు. టిజి రెడ్కో ద్వారా అవసరమైన పత్రాలు, ఆడియో-విజువల్ సమాచారాన్ని అందించబడుతుందని చెప్పారు .

రైతులకు సౌర విద్యుత్, పియం కుసుమ్, తదితర పథకాల పై సమాచార పుస్తకాలు పంపిణీ చేయబడతాయని తెలిపారు ..

**కార్యక్రమ షెడ్యూల్:**

09:00 - 09:30 AM : రైతుల నమోదు
09:30 - 09:45 AM : ప్రముఖులను ఆహ్వానం
09:45 - 09:50 AM : తెలంగాణ గీతం
09:50 - 10:05 AM : సౌర శక్తిపై ఆడియో-విజువల్ ప్రదర్శన
10:05 - 10:35 AM : పునరుత్పాదక శక్తి ప్రాముఖ్యతపై ప్రసంగం
10:35 - 11:05 AM : పియం కుసుమ్ పథకాల వివరణ
11:05 - 12:00 PM : లబ్ధిదారుల అనుభవాలు పంచుకుంటారు
12:00 - 12:30 PM : రైతులతో చర్చలు , సందేహాల నివృత్తి
12:30 - 01:00 PM : ప్రముఖుల ప్రసంగాలు, కృతజ్ఞతలు

వ్యవసాయ రంగంలో సౌర శక్తి వినియోగాన్ని పెంచడం ద్వారా రైతుల ఆదాయం పెంపు, విద్యుత్ ఖర్చుల తగ్గింపు, పర్యావరణ పరిరక్షణ లక్ష్యాలను సాధించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.రైతులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## రైల్వే ఉద్యోగాల కోతలకు వ్యతిరేకంగా

# ఏఐవైఎఫ్ పోస్ట్‌కార్డు ఉద్యమం

### ప్రధాని,రైల్వే మంత్రికి పోస్టుకార్డులు - యువత ఆగ్రహం వెల్లువ

### ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్

**వలిగొండ/అక్షిత న్యూస్:** వలిగొండ మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ ఆఫీస్ వద్ద పోస్ట్ కార్డు ఉద్యమం కొనసాగింది.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్ మాట్లాడుతూ భారత రైల్వేలో 2% ఉద్యోగాల కోత నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తూ, ఇప్పటికే ఉన్న మూడు లక్షల ఖాళీలను భర్తీ చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆర్ఆర్‌బీ పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలని



డిమాండ్ చేస్తూ అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు ఉద్యమం నిర్వహించబడింది. దేశ ప్రధాని మరియు రైల్వే మంత్రికి పోస్టుకార్డులు పంపించారు.ఈ పోస్టుకార్డుల ద్వారా రైల్వే ఉద్యోగాలపై కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ యువత తమ ఆందోళనను వ్యక్తం చేశారు.భారత రైల్వేలో మొత్తం 14,80,455 పోస్టులు ఉండగా ప్రస్తుతం పనిచేస్తున్న సిబ్బంది సుమారు 10 లక్షలే ఉన్నారని తెలిపారు. దాదాపు 3 నుండి 4 లక్షల వరకు ఖాళీలు ఉన్నాయని, అలాంటి పరిస్థితిలో రైల్వే బోర్డు తీసుకున్న 2% ఉద్యోగాల కోత (29,608 పోస్టులు) నిర్ణయం పూర్తిగా అన్యాయమని అన్నారు.ఇప్పటికే లక్షల సంఖ్యలో ఖాళీలు ఉన్నప్పటికీ వాటిని భర్తీ చేయకుండా, మరోవైపు ఉద్యోగాలను తగ్గించడం యువత భవిష్యత్తుపై నేరుగా దాడి అని ఏఐవైఎఫ్ విమర్శించింది. ఖాళీలు



ఉన్నప్పుడు నియామకాలు ఎందుకు చేపట్టడం లేదు? ఆర్ ఆర్ బి పరీక్షల ఫలితాలు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి అని అన్నారు. ఉద్యోగాలను పెంచాల్సింది పోయి ఎందుకు తగ్గిస్తున్నారు అని అన్నారు. ఇది సంస్కరణనా, లేక ఉద్యోగాల నిర్మూలననా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రైల్వేలోని అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి.2% ఉద్యోగాల కోత నిర్ణయాన్ని తక్షణమే రద్దు చేయాలి.ఆర్ ఆర్ బి పరీక్షల ఫలితాలను వెంటనే విడుదల చేయాలి.యువతకు శాశ్వత ఉపాధి అవకాశాలు కల్పించాలి.ఈ యువజన వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించకపోతే దేశవ్యాప్తంగా భారీ స్థాయి ఉద్యమాలను మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు మారోజు నరసింహాచారి, సహాయ కార్యదర్శి గుండెగని నాగరాజు, కనకపోయిన నందు, రాకేష్, ఏఐవైఎఫ్ మాజీ నాయకులు సల్వాద్రి రవీందర్, బొడిగ సుదర్శన్, కట్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీల పోరాటం

### బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి



**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలు పోరాటం చేయాలని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి పేర్కొన్నారు. నేపాల్ లో జెన్ జీ ఉద్యమం. తమిళనాడులో టీవీకే అధికారం లోకి రావడాన్ని గమనిస్తే తెలంగాణలోనూ మెజారిటీ ప్రజలైన బీసీలు పోరాడితే 2029లో అధికారం దక్కడం ఖాయమని బీసీ పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ చారి బుధవారం రోజున ఒక ప్రకటనలో కనిపిస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్, భాజపా, భరాస పార్టీలు సామాజిక న్యాయం పాటించడం లేదని, బీసీలను ముఖ్యమంత్రి చేస్తామని ప్రకటించడం లేదని పేర్కొన్నారు. జనగణనలో బీసీ కుల గణన చేయకుండా కేంద్రం అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. మహిళా బిల్లుల్లో బీసీలకు సబ్ కోటా పెట్టకుండా 40 కోట్ల మంది బీసీ మహిళలను భాజపా అవమానించిందని బిసి పొలిటికల్ జేఏసీ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు దన్నోజు అరవింద్ అన్నారు.

## మనం మన బాధ్యత ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** అప్పాయిపల్లి గ్రామం లో మాజీ సర్పంచ్ రవీందర్ గారి మనం మన బాధ్యత ఆధ్వర్యంలో మృతుడు అతినారపు బాలస్వామి గారి కుటుంబానికి 25 కేజీల బియ్యం 5000 రూపాయలు 9వార్డు సభ్యులు గోస్కె నరేష్ అందించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ



వారి కుటుంబానికి అన్ని విధాలుగా మనో ధైర్యాన్ని ఇచ్చి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాంచెందర్. వార్డు సభ్యులు 8 వ వార్డు నెల్లికుదురు నరేష్.6 వ యాదగిరి సలేశ్వరం .10 వార్డు రాజు.సురేందర్ రావు.శశిధర్.నిరంజన్ గోవర్ధన్ .అశోక్ .నవీన్ .శ్రీశైలం.మహేష్ .శేఖర్ .ప్రసాద్ తదితరులు పలుగొనడం జరిగింది

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన డీఎస్పీ నల్లపు లింగయ్య

**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లాకు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ సి.ఎచ్ ప్రియాంకని నారాయణపేట



సబ్ డివిజనల్ పోలీస్ అధికారి నల్లపు లింగయ్య బుధవారం కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా డిఎస్పీ పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY




# పూరి గుడిసెలకు తావు లేదు

## పేదింటి ఆత్మగౌరవం ఇళ్లు: ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి:**

మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామపంచాయతీలో నూతన ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ లబ్దిదారుల కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

అనంతరం లబ్దిదారులను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు



తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల సొంత ఇంటికలను నెరవేర్చిన ప్రజా ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే బిఎల్ఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ఆత్మగౌరవం కోసం పని చేస్తోందన్నారు. గత పదేళ్లుగా ఇల్లు లేక ఇబ్బందులు పడ్డ నిరుపేదలకు ఈ రోజు శాశ్వత నివాసం లభించిందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం ప్రతి లబ్ధిదారుడికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ వారి సొంతింటి కలను సాకారం చేస్తోందన్నారు.

పార్టీలు, కులాలకు అతీతంగా కేవలం అర్హతనే ప్రాతిపదికగా తీసుకుని మేము ఇళ్లను మంజూరు చేస్తున్నామన్నారు.

నియోజకవర్గంలో 3500 ఇళ్లను మంజూరు చేశామని, ఇంకా మిగిలిన అర్హులైన వారికి కూడా త్వరలోనే ఇళ్లు అందిస్తామన్నారు. నియోజకవర్గంలో పూరి గుడిసెలు, పాత మట్టి మిద్దెలు లేని రోజును చూడాలన్నదే ఆశయమన్నారు. ప్రతి ఒక్కరికీ గూడు, నీడ కల్పించడమే ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, వార్డ్ మెంబర్స్, మండల నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ఆసిఫాబాద్ నూతన డీఎస్పీకి ఘన సన్మానం

**ఆసిఫాబాద్ /అక్షిత ప్రతినిధి:** ఆసిఫాబాద్ నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి. అశోక్ ను బుధవారం ఆసిఫాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్ లు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం



బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి డీఎస్పీని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలకృష్ణ, సాలం బీన్ అహ్మద్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ నిసార్, సాయి శ్రావణ్ తదితరులు పాల్గొని నూతన డీఎస్పీకి అభినందనలు తెలిపారు.






# సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నటాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:**

పెద్దపల్లి జిల్లా మంథనిలో తెలంగాణ ప్రభుత్వం ఐటిఈ మరియు,సి.శాఖ ఆధ్వర్యంలో.టాస్క్ టాస్క్ మరియు కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ లిమిటెడ్ సంయుక్త భాగస్వామ్యంతోలి ఏర్పాటైన సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ను ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా.ఐటీ,పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్థానిక ఎంపీ గడ్డం వంశీ కృష్ణ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మరియు టాస్క్ సి.ఇ.ఓ నితిన్ కుమార్ రెడ్డి టాస్క్ సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ...

రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ను మరింత బలోపేతం చేసి, యువతను భవిష్యత్ టెక్నాలజీలకు సిద్ధం చేయాలనే దిశగా ఈ కేంద్రం ఏర్పాటు చేయబడిందని,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని స్కిల్ క్యాపిటల్గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతుండగా,ఉప ముఖ్యమంత్రి, భట్టి విక్రమార్క యువతకు ఉపాధి,స్వయం ఉపాధి అవకాశాలు పెంచేందుకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యతలి ఇస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా యువతకు ఇండస్ట్రీకి అనుగుణమైన స్కిల్ ఆధారిత శిక్షణ,ఆధునిక ఏ, వన్ ప్రాక్టీస్ టెక్నాలజీ ట్రైనింగ్,రియల్ టైమ్ ప్రాజెక్టులపై పని చేసే అవకాశాలు, ప్రముఖ సంస్థలతో కలసి ప్లేస్మెంట్ సపోర్ట్,డేటా సెంటర్ టెక్నా లజీలపై ప్రత్యేక అవగాహన అందుబాటులోకి రానున్నాయని, టాస్క్ మరియు కంట్రోల్ ఎస్ సంస్థల భాగస్వామ్యంతో ఏర్పాటైన ఈ కేంద్రం విద్యార్థులు మరియు నిరుద్యోగ యువతకు శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలకు వేదికగా మారనుందనీ,ముఖ్యంగా మారుతున్న టెక్నాలజీ అవసరాలకు అనుగుణంగ యువతను తీర్చిదిద్దడంలో సిఓఈ కీలక పాత్ర పోషించనుంది అని,ప్రస్తుతం ప్రపంచం వేగంగా ఏ వన్ మరియు ఆధునిక టెక్నాలజీల వైపు దూసుకెళ్తోంది,ఇలాంటి సమయంలో యువతకు సరైన నైపుణ్యాలు అందించడం అత్యంత అవసరం,టాస్క్ ద్వారా అందిస్తున్న ఈ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ యువతకు ప్రాక్టికల్ నాలెడ్జ్, ఇండస్ట్రీ అనుభవం అందించి, వారిని ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది. గ్రామీణ ప్రాంతాల యువత ఈ గొప్ప అవకాశాలను వినియోగించుకొని ఉపాధి అవకాశాలు పొందాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రదినిధుల,నాయకులతో పాటు టాస్క్ సభ్యులు బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు పూజచేసిన గ్రామ సర్పంచ్ సూర్య నారాయణమ్మ

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామములో ముచ్చపోతు కొండమ్మ భర్త నర్సింహా ఇందిరమ్మ ఇల్లు



మంజూరి అయినందున బుధవారం గ్రామ సర్పంచ్ సూర్య నారాయణమ్మ, ఉప సర్పంచ్ బై రాముడు, మాజీ ఎంపీటీసీ డి రవికుమార్ ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, వార్డు మెంబెర్స్ ఆధ్వర్యంలో భూమి పూజ నిర్వహించి ఆ కుటుంబానికి హార్థిక శుభాకాంక్షలు తెలియజేసారు. కుటుంబ సభ్యులు మాకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు పెద్దకొత్తపల్లి మండల మాజీ ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు దేవరపాగ లక్ష్మీకాంతం అవుసలీకుంట నరసింహ వార్డు సభ్యులు మద్దని పద్మ అగరయ్య వంగూరి రాం ప్రసాద్ కోళ్ల సుదర్శన్ దేవరపాగ మంజుల దేవరాజ్ వంగూరి స్వామి కూర శివాలీలబాబు గ్రామ సెక్రెటరీ సుబ్రమణ్యం ముచ్చపోతు శంకర్ ఇరుగదిండ్ల మల్లేష్ కాటామోని సత్యనారాయణ గౌడ్ కూర రవి బాలస్వామి బక్కన చెన్నయ్య బాలస్వామి పెద్ద మశన్న చిన్న మశన్న పాల్గొన్నారు.

# సిపిఐ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

## దిష్టిబొమ్మ దగ్ధం చేస్తుండగా పోలీసులకు సిపిఐ నాయకులకు తోపులాట

**ఎల్బీనగర్/అక్షిత ప్రతినిధి:** పెంచిన గ్యాస్,పెట్రోల్,డీజిల్ మరియు నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ, సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్ మండల సమితి ఆధ్వర్యంలో



జరిగిన నిరసన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం దిష్టి బొమ్మ తగలపెడుతుంటే పోలీసులు అడ్డుకోవడంతో సిపిఐ నాయకులకి పోలీసులు మధ్య తోపులాట చోటు చేసుకుంది.ఎట్టకేలకు సిపిఐ నాయకులు కేంద్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముత్యాల యాదిరెడ్డి, ముఖ్య అతిధులుగా హాజరై ప్రశాంగించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బతి లక్ష్మణ్,అబ్దుల్లాపూర్ మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరిసింగ్ నాయక్, సహాయ కార్యదర్శి కేతారాజు నర్సింహా, బిఓసి జిల్లా కార్యదర్శి దాసరి ప్రసాద్,సిపిఐ మండల నాయకులు పొన్నాల యాదగిరి,సైదులు ముదిరాజ్,కాటి అరుణ,వట్టి నవనీత,డౌల రాములు, పేరాల గోపి,బాల్ రెడ్డి, పాండు, తదితరులు పాల్గొన్నారు.

# చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**- కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్ అక్షిత బ్యూరో:** చెక్‌పోస్ట్‌ల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం సిర్పూర్ (టి) మండలం పెద్దబండ వద్ద ఏర్పాటు చేసిన తనిఖీ కేంద్రాన్ని ఆమె





ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో పక్క రాష్ట్రాల నుంచి వరి ధాన్యం అక్రమంగా రవాణా అయ్యే అవకాశాలు ఉన్నాయని అన్నారు . సిబ్బంది వాహనాలను తనిఖీ చేసి పత్రాలను పరిశీలించాలని అన్నారు . అలాగే ఇతర ప్రాంతాల నుంచి మత్తు పదార్థాల అక్రమ రవాణా జరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే ఖరీఫ్ సీజన్‌లో జిల్లాలో విస్తృతంగా పత్తి సాగు ఉండే అవకాశము ఉన్నదున ప్రభుత్వం నిషేధించిన పత్తి విత్తనాలు, గడ్డి మందుల రవాణ జరిగే అవకాశము ఉన్నందున విస్తృతంగా తనిఖీలు చేపట్టాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిట్కుల్‌లో ఘనంగా నీలం రాధ-నిర్మల్ వర్ధంతి వేడుకలు

**అమ్మనాన్నల స్మృతిలో ప్రజా సేవ : నీలం మధు ముదిరాజ్**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** కన్నవారు చూపిన సేవా మార్గంలో నడుస్తూ,వారి జ్ఞాపకాలను ప్రజల గుండెల్లో సజీవంగా ఉండేలా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ అన్నారు.కరోనా ఆపత్కాలంలో ఒక్కరోజు వ్యవధిలో మరణించిన తన తల్లిదండ్రులు స్వర్గీయ నీలం రాధ, నిర్మల్ గార్ల 5వ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం చిట్కుల్ లోని ఆయన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు.ఈ సందర్భంగా నీలం మధు ముదిరాజ్ తన తల్లిదండ్రుల కాంస్య విగ్రహాలకు పూలమాలలు వేసి భావోద్వేగంతో నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన తల్లిదండ్రులు నేర్పిన క్రమశిక్షణ, నలుగురికి సాయం చేయాలనే తపనే నేడు తనను ప్రజా క్షేత్రంలో నిలబెట్టాయని గుర్తు చేసుకున్నారు.పదవులు ఉన్నా లేకున్నా, సామాన్యుడి కష్టాల్లో తోడుండటమే తల్లిదండ్రులకు తాను ఇచ్చే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు.తన తల్లిదండ్రుల స్మారకార్థం నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానిక ప్రజలు, నీలం అభిమానులు



హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆపదలో ఉన్న వారికి అండగా నిలవడంలో నీలం మధు ముదిరాజ్ కుటుంబం ముందుంటుందని పలువురు కొనియాడారు.ఈ కార్యక్రమంలో నీలం మధు కుటుంబ సభ్యులతోపాటు ఆయన అభిమానులు స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్యాస్,పెట్రోల్,డీజిల్ ధరలు పెంచే యోచనలో కేంద్ర ప్రభుత్వం

**సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ జెడ్పీటీసీ అందె స్వామి**

**కరీంనగర్ అక్షిత బ్యూరో:** కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరతకు కారణమవుతూ ధరలు పెంచాలనే ఆలోచనతో ఉందని, సామాన్య ప్రజలపై భారం మోపితే చూస్తూ ఊరుకోమని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు,మాజీ జెడ్పిటిసి అందె స్వామి హెచ్చరించారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ అధిక ధరలకు వ్యతిరేకంగా సిపిఐ రాష్ట్ర సమితి పిలుపుమేరకు బుధవారం కరీంనగర్ లోని కమాన్ చౌరస్తా వద్ద సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా అందె స్వామి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఒకలా ఎన్నికలయ్యాక మరోలా వ్యవహరించడం బీజేపీకే సాధ్యమని, సామాన్య పేద కుటుంబాలపై భారం వేయడానికి పెట్రోల్ డీజిల్ పై ఐదు రూపాయలు,వంట గ్యాస్‌పై 50 రూపాయలు పెంచడానికి ఆయిల్ కంపెనీలు చూస్తున్నాయని ఇది ముమ్మాటికి కేంద్ర ప్రభుత్వ అసమర్థత అని స్వామి అన్నారు.

రాష్ట్రంలో రైతాంగం పండించిన పంటలు కోసే సమయంలో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడడం వల్ల రైతులకు ఇబ్బందులు తలెత్తుతాయని, చిన్న, చిన్న వ్యాపార వర్గాలపై ప్రభావం పడుతుందని, వాణిజ్య సిలిండర్ పై ఇప్పటికే 993 రూపాయలు పెంచడంతో అది 3100 రూపాయలకు చేరిందని, గృహవసరాలకు ఉపయోగించే వంట గ్యాస్ ధరలు పెంచినట్లయితే పేద కుటుంబాలు ఎలా జీవిస్తాయని, చమురు గ్యాస్ నిల్వలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం చెబుతూనే గ్యాస్ ధరలు పెంచడం దుర్మార్గమన్నారు. పెట్రోల్,డీజిల్ కొరతల వల్ల బంకుల వద్ద భారీగా జనాలు బారులు తీరుతున్నారని, ప్రభుత్వం మాత్రం ఎలాంటి కొరత లేదని చెప్పడం సరైంది కాదని, బీజేపీ ప్రభుత్వం తక్షణమే ధరలు పెంచే ఆలోచన విరమించుకోవాలని




లేని పక్షంలో ప్రజా ఉద్యమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తామని అందె స్వామి హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపెల్లి రాజు, కటికరెడ్డి బుచ్చన్న యాదవ్, కసిరెడ్డి మణికంఠ రెడ్డి, బామండ్లపెల్లి యుగేందర్, బూడిద సదాశివ, నాయకులు నూనావత్ శ్రీనివాస్, పీ.సాంబయ్య, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.



## ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

# అందించడమే లక్ష్యము

**వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి**

**కాజిపేట్, అక్షిత న్యూస్:** ప్రజా పాలనలో భాగంగా వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి 59వ డివిజన్ పరిధిలోని భవానీ నగర్, ఎక్సైస్ కాలనీలలో సుమారు రూ.1.10 కోట్ల వ్యయంతో అంతర్గత రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

అలాగే 49వ డివిజన్‌లో రూ.3.35 కోట్ల అంచనా వ్యయంతో సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ నిర్మాణ పనులకు కూడా శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రతి కాలనీ అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల అభివృద్ధి పనులు దశల వారీగా చేపడుతున్నామని తెలిపారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించడమే లక్ష్యమని స్పష్టం చేశారు.

## బూర్గుల వెంకన్న నియామకం

# కార్మిక ఉద్యమానికి కొత్త దిశ


**కార్మిక హక్కుల సాధనలో ఐఎన్టీయూసీ బలమైన శక్తి**

**అన్ని రంగాల కార్మికులను ఒకే వేదిక పైకి తీసుకువచ్చే సామర్థ్యం**

**కార్మిక సంక్షేమం ఉద్యోగ భద్రతపై ఐఎన్టియుసి కట్టుబాటు**

**విద్యుత్ శాఖ ఉద్యోగి లైన్మెన్ దీగోజు విజయ్ కుమార్**

**నాగారం,అక్షిత న్యూస్:**
ఐఎన్టియుసి జిల్లా జనరల్ సెక్రటరీగా బూర్గుల వెంకన్న నియామకం పట్ల జిల్లా వ్యాప్తంగా కార్మిక వర్గాల్లో ఆనందం వెల్లి విరుస్తోందని, ఈ నియామకం కార్మిక ఉద్యమానికి కొత్త దిశను అందించనుందని విద్యుత్ శాఖ ఉద్యోగి, లైన్మెన్ దీగోజు విజయ్ కుమార్ పేర్కొన్నారు. విద్యుత్ శాఖలో ఉద్యోగిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ కార్మికుల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, వారి హక్కుల సాధనలో ముందుండే నాయకుడిగా వెంకన్న ఇప్పటికే మంచి గుర్తింపు పొందారని ఆయన అన్నారు. అలాంటి వ్యక్తి ఐఎన్టిసి జిల్లా జనరల్ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టడం జిల్లాలోని కార్మికులకు ఒక నూతన ఆశలను నింపుతోందని తెలిపారు. జిల్లా ఐఎన్టిసి కార్యాలయంలో నిర్వహించిన సత్కార కార్యక్రమంలో భాగంగా బూర్గుల వెంకన్న శాలువాతో సత్కరించిన దీగోజు విజయ్ కుమార్ మాట్లాడుతూ వెంకన్న నాయకత్వం కింద ఐఎన్టియుసి మరింత బలోపేతం అవుతుందని నమ్మకం మాకు ఉందని తెలిపారు. కార్మికుల సమస్యలను సమగ్రంగా అధ్యయనం చేసి, వాటి పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ధైర్యం, నిబద్ధత ఆయనలో ఉన్నదని అన్నారు. విద్యుత్ శాఖలో పని చేస్తూనే కార్మిక సంఘం బాధ్యతలను స్వీకరించడం ఎంతో గొప్ప విషయమని, ఇది ఇతర ఉద్యోగులకు కూడా ప్రేరణగా నిలుస్తుందని కొనియాడారు. జిల్లాలోని అన్ని రంగాల కార్మికులను ఒకే వేదిక పైకి తీసుకువచ్చి, వారి హక్కుల పరిరక్షణ కోసం ఐక్యంగా పోరాడేలా చేయగల నాయకత్వం వెంకన్నకు ఉందని మేము విశ్వసిస్తున్నామని తెలిపారు.



కార్మికుల సంక్షేమం, ఉద్యోగ భద్రత, న్యాయమైన వేతనాల కోసం ఆయన కృషి కొనసాగుతుందని ఆశిస్తున్నామని అన్నారు. వెంకన్న బాధ్యతల ద్వారా కార్మికుల్లో ఐక్యత, సంఘీభావం, మరింత బలపడుతుందని, భవిష్యత్తులో ఐఎన్టీయూసీ కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# పెళ్లికి ముందే అండగా..

### ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సర్దార్ రవీందర్ సింగ్

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ నగర రాజకీయాల్లో ప్రజలకు దగ్గరగా ఉండే, మాట ఇచ్చి నిలబెట్టుకునే నాయకుడిగా పేరొందిన 58వ డివిజన్ కార్పొరేటర్, మాజీ మేయర్, రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మరోసారి తన ప్రత్యేకతను చాటిచెప్పారు. మున్సిపల్ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన



హామీని కేవలం మాటలకే పరిమితం చేయకుండా, పెళ్లికి ముందుగానే ఆడబిడ్డ ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి, కుటుంబ సభ్యులను ఆదరిస్తూ తన మానవీయతను ప్రదర్శించారు. కరీంనగర్ నగరంలోని 58వ డివిజన్‌కు చెందిన సుజాత–త్యాగరాజు దంపతుల కుమార్తె ప్రణీత వివాహం మే 13న జరగనున్న నేపథ్యంలో, ముందుగానే తన స్వగృహానికి ఆహ్వానించి సతీమణి సర్దార్ గోల్డీ బల్బీర్ కౌర్‌తో కలిసి ఆశీర్వదించి, ఇచ్చిన మాట ప్రకారం రూ.25,000 నగదును కట్నంగా అందజేశారు. ఈ సందర్భంగా నూతన వధూవరులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి భవిష్యత్తు సుఖసంతోషాలతో నిండాలని ఆశీర్వదించారు. కుటుంబ సభ్యులతో సన్నిహితంగా మాట్లాడుతూ వారి సమస్యలను కూడా తెలుసుకుని, ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ప్రజల విశ్వాసమే నాకు అతిపెద్ద బలం. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి మాట నా బాధ్యత. ప్రజలు నమ్మి ఎన్నుకున్న తర్వాత ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవడం ప్రతి రాజకీయ నాయకుడి కర్తవ్యమై ఉండాలి అని సర్దార్ రవీందర్ సింగ్ గారు స్పష్టం చేశారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం, వారి సంతోషంలో భాగస్వామ్యం కావడం నిజమైన ప్రజా సేవ అని పేర్కొన్నారు. నగర ప్రజలు తనపై ఉంచిన విశ్వాసంతో వరుసగా ఆరు సార్లు కార్పొరేటర్‌గా గెలిపించారని గుర్తుచేస్తూ, ఆ నమ్మకాన్ని ఎప్పటికీ నిలబెట్టుకుంటానన్నారు.స్థానికులు మాట్లాడుతూ, పెళ్లికి ముందే స్వయంగా వెళ్లి పలకరించి సహాయం చేయడం అరుదైన విషయం అని, మాటలు కాదు మనసుతో, ప్రేమతో ప్రజల ఆత్మీయ బంధం కొనసాగించే నాయకుడు సర్దార్ రవీందర్ సింగ్ అని నిజమైన ప్రజా నాయకత్వానికి నిదర్శనమని ప్రశంసించారు.

## ఈనెల 27 తారీకు నాడు బక్రీద్ పండుగ

### - డిఎస్పి శ్రీనివాసులు

**అచ్చంపేట,అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట పోలీస్ స్టేషన్లో శాంతి సందేశం బక్రీద్ ఈనెల 27 తారీకు నాడు బక్రీద్ పండుగ సందర్భంగా డిఎస్పి శ్రీనివాసులు శాంతి సందేశాన్ని ఇస్తూ యువత చెడు అలవాట్లకు పోకూడదు అని మంచి సందేశాన్నిస్తూ ముస్లిం మైనారిటీ అందరిని




పోలీస్ స్టేషన్‌కు ఆహ్వానించి శాంతి సందేశాన్ని ఇస్తున్న డిఎస్పి శ్రీనివాసులు సీఐ నాగరాజు ఎస్సై సద్దాం హుస్సేన్ పాల్గొని శాంతి సందేశం ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ చైర్మన్ రఫీ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఖాదర్ భాయ్ మజీద్ కమిటీ సదర్ మక్బూల్ సదర్ నాయబ్ సదర్ మంజూరు ఐఎన్టీయూసీ తాలూకా అధ్యక్షుడు మహబూబ్ అలీ కాంగ్రెస్ చోటు మియా దస్తగిరి ఎంఐఎం నాయకులు సోయల్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు మెరుగైన సేవలు అందించాలి

### - కలెక్టర్ కె.హరిత

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది సమయపాలన పాటించి , వైద్యం కోసం వచ్చే ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు . బుధవారం చింతలమానపల్లి మండలం గంగాపూర్ గ్రామంలో బాబాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ అకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు రిజిస్టర్, మందుల నిలువ గది, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సమయానికి సరైన చికిత్స అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు . ఎండల తీవ్రత దృష్ట్యా ఆసుపత్రిలో సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఎండదెబ్బ తగిలిన వారికి వెంటనే చికిత్స అందించాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు తమ పరిధిలోని గ్రామాలను ప్రతిరోజు సందర్శించి, గర్భిణీలు బాలింతల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, వారికి అందిస్తున్న వైద్య సేవల వివరాలను నమోదు చేయాలని అన్ని



అన్నారు . ప్రజలకు ఎండల ప్రభావంపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, అవసరమైన మందులను నిల్వలను అందుబాటులో ఉంచాలని అన్నారు , ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్ని అన్నారు విదులకు ఆలస్యంగా వచ్చే వారి పై చర్యలు తిసుకుంటమన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, పాల్గొన్నారు అనంతరం కలెక్టర్ మండలంలోని దిందా గ్రామ సమీపంలో గల ప్రాణహిత నదిని పరిశీలించారు. నదిలో నీటి ప్రవాహ వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు దిందా గ్రామం వద్ద వాగుపై నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెన పనులను పరిశీలించారు పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు పనులను శరవేగంగా పనులను చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతిరోజూ పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గ్రామస్తులు చాల కాలం నుండి ఎదురుకుంటున్న రవాణా సమస్య తీరిపోతుందని అన్నారు

ఈ కార్యక్రమములో సంబందిత శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# శ్రీ మహాశక్తి దేవాలయంలో ఘనంగా హిందూ సమ్మేళనం

### సమ్మేళనంలో పాల్గొన్న కేంద్ర మంత్రి బండి సంజయ్

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** కరీంనగర్ పట్టణం చైతన్యపురి బస్తి హిందూ సమ్మేళనం శ్రీ మహాశక్తి దేవాలయ ప్రాంగణ ఆవరణలో ఘనంగా జరిగింది. హిందూ సమ్మేళనానికి ప్రధాన వక్త గా హాజరైన ఆర్ఎస్ఎస్ ప్రాంత బౌద్ధిక్ ప్రముక్ జయదేవ్ జి మాట్లాడుతూ హిందూ సమాజం కులాలుగా విడిపోకుండా ఐక్యతతో ముందు కొనసాగాలన్నారు. హిందూ ఐక్యతే హిందూ సమాజానికి, ప్రజానీకానికి వెయ్యి ఏనుగుల బలమన్నారు. సనాతన ధర్మాన్ని, సంస్కృతి ,సాంప్రదాయాలను పరిరక్షించుకోవడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. స్వధర్మం పట్ల అంకితభావం , సేవా గుణం పెంపొందించడం మే లక్ష్యంగా హిందూ సమ్మేళనాల నిర్వహణ జరుగుతుందన్నారు. వందేళ్ళ ఆర్ఎస్ఎస్ ప్రయాణం పూర్తిగా దేశ హితం, సంస్కృతి సాంప్రదాయాల, ధర్మ పరిరక్షణ ధ్యేయంగా కొనసాగిందన్నారు. ప్రస్తుతం శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా పంచ పరివర్తన్ విషయాలతో సమాజంలోకి వెళ్లే ప్రయత్నం చేసిందన్నారు. ఇట్టి కార్యక్రమంలో చైతన్యపురి హిందూ సమ్మేళన సమితి బాధ్యులు, ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# కరీంనగర్‌లో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే...

### ఉమ్మడి జిల్లా గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్

**కరీంనగర్, అక్షిత బ్యూరో:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా గణాంక శాఖ ఆధ్వర్యంలో పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. కరీంనగర్ మున్సిపల్ కమిషనర్ ప్రపుల్ దేశాయ్ ని తన కార్యాలయంలో కలిసి సర్వే కరపత్రాలను అందించి సర్వే ప్రాముఖ్యతను వివరించారు. జాతీయ గణాంక శాఖ 2026వ సంవత్సరానికి గాను ప్రజల ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే కరీంనగర్లో సర్వే చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలను, గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి స్థితిగతులపై సర్వేలో మొదట సాధారణ వివరాలతో సర్వే చేసిన,అనంతరం మొబైల్ ట్యాబ్



ద్వారా గ్రామంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి మూడు నెలల పాటు నెలకు ఒకసారి పూర్తి సర్వే చేసి ప్రత్యేక ట్యాబ్లో వివరాలు నమోదు చేస్తామని తెలిపారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు,సభ్యులు వారి విద్యా అర్హతల గురించి,చదువు మానేసిన,ఉన్నత చదువులు, వృత్తివిద్య కోర్సులు,ఉద్యోగం,స్వయం ఉపాధి, వివరాలు రోజువారి కూలీ అయితే వారంలో ఏ పని చేశారో, ఎన్ని గంటలు పని చేశారో, ఎంత వేతనం పొందారో వివరాలతో పాటు మహిళలు స్వయం ఉపాధి పొందే వాళ్ళు అయితే వారి ఆదాయ వివరాలను కూడా నమోదు చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గంట శ్రీనివాస్ మున్సిపల్ వార్డ్ ఆఫీసర్ నాగారపు హరికృష్ణ , మున్సిపల్ మెప్మాసెక్షన్ సిబ్బంది ఆర్పీలు రమ్య, కల్పన మున్సిపల్ సిబ్బంది తంగళ్ళపల్లి కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY

# పంట వ్యర్థాలను కాల్చొద్దు.. కలియ దున్నాలి..

**రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి**

**ఏరువాక శాస్త్రవేత్త డాక్టర్ శ్రీలత**

**వలిగొండ/అక్షిత న్యూస్:** ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ఎప్రిల్ 27 వ నుండి మే 22 వరకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం రోజున 6వ తేదీ వలిగొండ మండలం లోని పొద్దుటూరు గ్రామం రైతు వేదికలో రైతు మార్కెట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు.






ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ యూనివర్సిటీ రాజేంద్రనగర్ శాస్త్రవేత్తలు శ్రీలత, శ్రీదేవి , శ్రీధర్ పాల్గొన్నారు. డాక్టర్ శ్రీలత ఏరువాక శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులకు వివిధ పంటలోని ఎరువుల యాజమాన్యంలో తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలు, యూరియా అధిక వినియోగం వల్ల కలిగే నష్టాలను అలాగే సుస్థిర ఆదాయం సమకూర్చుకునే మార్గాలను వివరించారు. నేల ఆరోగ్యాన్ని కాపాడడానికి పంట వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్ని, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాల్సిందిగా పలు సూచనలు చేశారు. శాస్త్రవేత్త శ్రీధర్ మాట్లాడుతూ వానాకాలంలో సాగు చేసే ఎనిమిది రకాల వరి వంగడాల గురించి రైతులకు సవివరంగా వివరించడం జరిగింది. శాస్త్రవేత్త శ్రీదేవి మాట్లాడుతూ పురుగు మందులు వాడేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజనీ దేవి మండల వ్యవసాయ అధికారి కళ్యాణి వ్యవసాయ విస్తరణ అధికారి, ప్రొద్దుటూరు గ్రామ సర్పంచ్ దుబ్బ దానయ్య మరియు ఎదులగూడెం గ్రామ సర్పంచ్ కొంతం శ్రీను మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 9వ వార్డులో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన

**ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సహకారంతో పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి**

**చైర్‌పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు**



**కోదాడ అక్షిత ప్రతినిధి:** కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి సహకారంతో వార్డుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు అన్నారు. స్థానిక సాలార్జంగ్ పేట తొమ్మిదో వార్డులో లక్ష రూపాయల నిధులతో డ్రైనేజీ పనుల శంకుస్థాపన కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు దశలవారీగా అన్ని వార్డులలో అభివృద్ధి పనుల కార్యక్రమం చేపడతామని అన్నారు అదేవిధంగా పంట కాలువలో నిండిపోయిన బురద మట్టి పూడిక పనుల కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి స్థానిక కౌన్సిలర్ యువ నాయకుడు చీమ నరేష్ బాబు, శోభ గాని ఎల్లయ్య, షేక్ నాగుల్ మీరా, సోంపంగు శోభన్, మధు, చిరంజీవి, స్థానిక నాయకులు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# మే డే 2026 భవన నిర్మాణ కార్మికులకు అవగాహన సదస్సు

**అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహేందర్ రావు**

**నాగర్ కర్నూల్, అక్షిత ప్రతినిధి:** మే డే 2026 – భవన మరి ఇతర నిర్మాణంగా కార్మికులకు అవగాహన సదస్సులో భాగంగా, కొండారెడ్డిపల్లి గ్రామము వంగూరు మండలం నందు తెలంగాణ – అన్నా మరి ఇతర నిర్మాణంగా కార్మికుల సంక్షేమ పథకాలపై కల్వకుర్తి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహేందర్ రావు అవగాహన కల్పించడం జరిగింది, ప్రతి ఒక్క కార్మికుడు భవన మరియు ఇతర నిర్మాణ రంగా సంక్షేమ బోర్డులో తమ పేర్లు నమోదు చేసుకోవాలని కార్డు పొందవలసిందిగా మరియు సరైన సమయంలో మీసేవ యందు రెన్యువల్ మరియు రిజిస్ట్రేషన్లు చేసుకోవాలని కోరడమైనది,



భవన నిర్మాణరంగ కార్మికుల సంక్షేమ పథకాలలో భాగంగా 30000 పెళ్లి కానుకగా మహిళా కార్మికులకు ప్రస్తుత సహాయము 30000 రెండు కాంప్లె వరకు

సహజ మరణము రెండు లక్ష రూపాయలు

ప్రమాదవశాత్తు మరణము 10 లక్షల రూపాయల వరకు

వశాత్తు పూర్తి శాశ్వత వైకల్యం కలిగిన వారికి 5 లక్షల రూపాయల వరకు.. ప్రమాదవశాత్తు పాక్షిక శాశ్వత అంగవైకల్యం కలిగిన వారికి నాలుగు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయం అందజేయ బడుతున్నది.

**ఈశ్రామ్**

అసంఘటిత రంగ కార్మికులందరికీ ఈశ్వరం పోటోల్లో నమోదు చేసి వారికి సామాజిక భద్రత భద్రతతో పాటు వివిధ సంక్షేమ పథకాలను అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం

ఇందులో నమోదు చేసుకున్న ప్రతి కార్మికునికి ఒక సంవత్సరం పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద రెండు లక్షల రూపాయల ప్రమాద మరణ అంగవైకల్య బీమా ఉచితంగా కల్పించడం జరుగుతుంది.

ఈ యొక్క కార్డు నమోదు కొరకు మీ సమీప ప్రాంతంలోని గ్రామ వార్డు సచివాలయాలు లేదా కామన్ సర్వీస్ సెంటర్లు లో నమోదు చేసుకోవచ్చు నమోదు చేసుకున్న వెంటనే యుఏఎన్ ఉన్నా కార్డు జారీ చేయబడును.

**PM-SYM ప్రధానమంత్రిశ్రమ యోగి మందన్ యోజన - పెన్షన్ పథకం**

ఈ పెన్షన్ పథకానికి వీధులలో ఉండే బండ్లపై అమ్మేవారు, ఆటో రిక్షా కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు,వ్యవసాయ కూలీలు, మధ్యాహ్న భోజన పనివారు, బీడీ పనివారు ఇటుక బట్టి కార్మికులు చేనేత పనివారు చర్మకారులు ఆశా వర్కర్లు అంగన్వాడి వర్కర్లు ఉపాధి హామీ కూలీలు మరియు నెలలో పనిచేసేవారు అయినా అసంఘటిత రంగ కార్మికులందరూ కూడా ఈ పథకానికి అర్హులే..

నెలకు ఆదాయం 15 వేల లోపు కలిగిన వారందరూ అర్హులు

18 నుంచి 40 సంవత్సరాల లోపు ఉన్న వారు ఈ పథకంలో చేరుటకు అర్హులు.

ఈఎస్ఐ ఈపీఎఫ్ సదుపాయం లేని వారు ఈ పథకమునకు అర్హులు. లబ్ధిదారులు ప్రీమియం నెలకు రూపాయలు 55 నుండి 200 వరకు వారి వయసును బట్టి చెల్లించవలెను.

# ఫార్మాస్యూటికల్ పరిశోధనలో పి.రాజ్యలక్ష్మి దేవికి పీహెచ్.డీ.

**పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి:** జీవక్రియ రుగ్మతల నిర్వహణలో గట్ మైక్రోబయోటా యొక్క చికిత్సా సామర్థ్యంపై పరిశోధనను విజయవంతంగా పూర్తిచేసిన హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీ పరిశోధక విద్యార్థిని పి.రాజ్యలక్ష్మి దేవిని డాక్టరేట్ వరించింది. 'ఎలుకలలో స్థూలకాయం, మధుమేహ చికిత్స కోసం ప్రోబయోటిక్స్‌తో కలిపి స్వల్ప–శృంఖల కొవ్వు ఆమ్లాలు (షార్ట్–చైన్ ఫ్యాటీ యాసిడ్స్ లేదా ఎస్సీఎఫ్ఏలు) పోషించే పాత్ర' అనే శీర్షికతో ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న ఫార్మసీ అధ్యాపకుడు డాక్టర్ ఎం.విన్యాస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.



ఊబకాయం, టైప్ II మధుమేహాన్ని పరిష్కరించడంలో ఎస్సీఎఫ్ఏలు, ప్రోబయోటిక్స్ యొక్క ఆశాజనకమైన పాత్రను ఈ అధ్యయనం దృష్టి సారించినట్టు తెలియజేశారు. స్థిరపడిన ప్రయోగాత్మక నమూనాలను ఉపయోగించి, ఈ పరిశోధన శరీర బరువు, లిపిడ్ ప్రొఫైల్, ఇన్సులిన్ సెన్సిటివిటీ, గ్లైసెమిక్ నియంత్రణతో సహా కీలక జీవక్రియ పారామితులను మిశ్రమ చికిత్స గణనీయంగా మెరుగుపరిచిందని నిరూపించిందన్నారు.

హిస్టోలాజికల్ పరిశోధనలు కాలేయం, ప్యాంక్రియాటిక్ కణజాలాలలో మెరుగుదలలను మరింతగా నిర్ధారించాయని తెలిపారు. ముఖ్యంగా, అధ్యయనం చేసిన ఎస్సీఎఫ్ఏలో ఒకటైన బ్యూటిరేట్, అత్యుత్తమ యాంటీడయాబెటిక్ కార్యాచరణను ప్రదర్శించిందన్నారు. మాలిక్యులర్ డాకింగ్ విశ్లేషణలో, ఇది లెప్టిన్, ఇన్సులిన్ రిసెప్టర్లు, న్యూరోపెప్టైడ్ వై రిసెప్టర్ల వంటి కీలక జీవక్రియ నియంత్రకాలతో బలంగా సంకర్షణ చెందుతుందని వెల్లడైనట్టు తెలియజేశారు. ఇది జీవక్రియ సంకేత మార్గాలలో దీని పాత్రను ప్రస్ఫుటీకరిస్తోందన్నారు. ఈ పరిశోధనల ప్రకారం, ఎస్సీఎఫ్ఏలు, ముఖ్యంగా ప్రోబయోటిక్స్ తో కలిపి వాడినప్పుడు, ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, సంబంధిత జీవక్రియ రుగ్మతలను నివారించడానికి, నిర్వహించడానికి చికిత్సా ఏజెంట్లుగా గణనీయమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని సూచిస్తున్నట్టు వెల్లడించారు. డాక్టర్ రాజ్యలక్ష్మి దేవి సమర్పించిన సిద్ధాంత వ్యాసం పీహెచ్డీ పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం విశ్వవిద్యాలయం, హైదరాబాద్ అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఫార్మసీ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.శివకుమార్, పలు విభాగాల అధిపతులు, సిబ్బంది పలువురు అభినందించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# మిషన్ భగీరథ వాటర్ లీకేజీలపై ఈఈ పరిశీలన

**కొల్లాపూర్, అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ నియోజక వర్గం పెంట్లవెల్లి మండలంలో వేసవికాలంలో గ్రామాలకు తాగునీటి సరఫరా కీలకంగా ఉన్న నేపథ్యంలో, మిషన్ భగీరథ పైప్లైన్‌లో తరచూ జరుగుతున్న వాటర్ లీకేజీలపై నేడు సంబంధిత ఈఈ సుధాకర్ సింగ్ కొండూరు గ్రామాన్ని



సందర్శించారు. గ్రామం మీదుగా వెళ్లే మిషన్ భగీరథ పైప్లైన్ సరిగా లేకపోవడం వల్ల పలు ప్రాంతాల్లో నిరంతరం లీకేజీలు జరుగుతున్నాయని గ్రామ సర్పంచ్ కేతూరి ధర్మతేజ, మాజీ సర్పంచ్ నల్లపోతుల గోపాల్‌లు అధికారులకు వివరించారు. లీకేజీలు జరుగుతున్న ప్రాంతాలను ప్రత్యక్షంగా పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఈఈ తెలిపారు. వేసవిలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తాగునీటి సరఫరా నిరంతరం కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు, వారితోపాటు ఆర్ డబ్ల్యు ఎస్ ఏ ఈఈ, మిషన్ భగీరథ ఏఈఈ విజయ్, నరేష్, గ్రామ ఉపసర్పంచ్ వడ్డేమాన్ రాముడు వార్డు మెంబర్లు రెడ్డి నరేష్,దొబ్బలి వెంకటయ్య పాల్గొన్నారు.